

పలకరించిన తొలకరి జల్లు

- ఆదివారం రాత్రి ఒక మోస్తరు వర్షానికి.
- సోమవారం రాత్రి బిజీబిజీ రైతులు.

నవతెలంగాణ- బాలానగర్

తొలకరి జల్లు పలకరింపటంతో సోమవారం రైతులు మొక్కజొన్నలు పత్తి కంది వర్షాధారం ఆధారపడిన పంటల పైన రైతులు బిజీబిజీగా ఉన్నారు .కొంతమంది రైతులకు విత్తనాలు దొరకకపోవడంతో శాంతినగర్ జడ్చర్ల పరిసర ప్రాంతాలకు వెళ్లి విత్తనాలు రసాయన ఎరువులు తెచ్చి సోమవారం ఉదయం నుండి రైతులు పంట పొలాలలో పొలాలలో రైతులు బిజీబిజీగా ఉన్నారు లేక యంత్రాల ద్వారా విత్తనాలను సాగు చేస్తున్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 మంగళవారం 04 జూలై 2023



సాగుకు పెరుగుతున్న ఖర్చు

- మిర్చి విత్తనాలను తులానికి రూ. 1600
- వర్షాలు లేక అదును కాక
- ఆకాశం వైపు రైతుల ఎదురుచూపు
- ఖరీఫ్ దిగుబడి పై కమ్ముకుంటున్న నీలి నీడలు
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వడిలో విత్తనాన్ని మడిలో చల్లుతున్నారు రైతులు. వర్షాలు ఆలస్యమైనా పూర్తిస్థాయిలో రావడం లేదు. అక్కడక్కడ జల్లులు కురిసి ఊరిస్తున్నాయి. సాయంకాలం మేఘావృతమై తేలిపోతున్నాయి. ఇప్పటికే వరి సోనామసూరికి సమయం దాటిపోయింది. ఇప్పుడు హంస తప్ప వేరే పంట వేసుకునే అవకాశాలు లేవు. పత్తి మిర్చి పంటలకు సైతం గడువు మించిపోతుంది. కొంతమంది రైతులు దుక్కుల్లోనే పత్తి విత్తనాలు వేస్తున్నారు. ఇక మిర్చి విత్తనాలను సైతం వేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు.





ఖరీదైన విత్తనాలను తెచ్చి భూమిలో వేసిన తర్వాత వర్షం రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి విత్తనాలు తులానికి 1600 పైగా పెట్టి ఖరీదు చేస్తున్నారు. తులంలో పదిహేను వందల విత్తనాలకు మించి ఉండవు. ఇవి నాసిరకమైతే రైతు తీవ్రంగా నష్టపోతాడు. ఇక పత్తి ప్యాకెట్టు 750 గ్రాములది 1500 రూపాయలు ఉంటుంది. పత్తి మిర్చి విత్తనాలు సాగు చేసే రైతులకు దిక్కుతోచడం లేదు. బోర్ బావులు మొత్తం పొండిపోయాయి. వాగులు వంకల్లో నీరు లేదు. కొంతమంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పత్తి మొక్కలను కాపాడుతున్నారు. ఎంత చేసినా వర్షం వచ్చినంత ఏపుగా మొలకలు పెరగవు. ఇక వరి సాగు విషయంలోనూ పరిస్థితులు గడ్డుపరిస్థితులున్నాయి. సోనామసూరికి అదును దాటిపోయింది. ఇప్పుడు సోన మసూరి పంటను సాగు చేసినా దిగబడి తగ్గిపోతుంది. ఇప్పుడైతే హంస విత్తనాలను వేసుకోవచ్చు. అయితే వర్షాకాలంలో హంస వేయడం వలన ఆశించిన స్థాయిలో దిగుబడి రాదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధికంగా పత్తి, వరి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తారు. వేరుశనగ, కంది పంటలను తక్కువ స్థాయిలో సాగు చేస్తున్నారు. పత్తి సాగును నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు లక్ష 75000 ఎకరాలు సాగు చేస్తారు. గద్వాలలో లక్ష వనపర్తి లో 1.35 లక్షలు మహబూబ్నగర్లో 1 20 లక్షలు నారాయణపేటలో 1,15, వేల ఎకరాలు సాగు చేస్తారు. మిర్చి నాగర్‌కర్నూల్ ,గద్వాల,వనపర్తి,జిల్లాల్లో 2లక్షల75వేలు సాగు చేస్తున్నారు.నారాయణపేట మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో మరో 50 వేలకు పైగా సాగయ్యే అవకాశాలున్నాయి. మిర్చి నాగర్ కర్నూల్ జిల్లాలో 65,వేల ఎకరాలు, గద్వాల జిల్లాలో 50 వేలు, వనపర్తి జిల్లాలో 35వేలు,మహబూబ్‌నగర్,నారాయణపేట జిల్లాలో 50వేల ఎకరాలు సాగు అవుతుంది. వర్షాలు ఆలస్యం అయితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. అధికారులు స్పందించి వర్షా బావపరిస్థితులను తట్టుకోవడానికి రైతులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

మిర్చి విత్తనాలను తులానికి 1600 పెట్టి కొనుగోలు చేస్తున్నారు. పత్తి ప్యాకెట్ ధర 750 లకు పైగానే ఉంటుంది. ఖరీదైన విత్తనాలను తెచ్చి రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.వర్షాధారం మీద సాగు చేసే పంటలపై నీలి మబ్బులు కమ్ముకుంటున్నాయి. భూమిలో విత్తనాలు వేసి ఆకాశం వైపు చూస్తున్న రైతన్న కు దిక్కుతోచడం లేదు. వర్షాలు బలంగా వచ్చి వరదలు వస్తే చెరువులు కుంటల నీరైనా కొంత ఊరట నిచ్చేది. రుతుపవనాలు దోబూచులాడుతుండడంతో ఖరీఫ్ సాగు పై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే కొంతమంది రైతులు పత్తి విత్తనాలను దుక్కిలో వేశారు.

సాగుకు పెరుగుతున్న ఖర్చు

వరి, పత్తి, మిర్చి పంటల సాగుకు పెట్టుబడి గణనీయంగా పెరిగిపోతుంది. విత్తన పత్తి సాగుకు ఎకరాకు లక్ష 50,000రూపాయలకు పైగా ఖర్చవుతుంది. వరికి 35000 మిర్చికి 50,000 పత్తికి 40 వేల దాకా ఖర్చు వస్తుంది. కాలం అయినా కరువు వచ్చిన పంటకు పెట్టుబడి తప్పడం లేదు. పెట్టుబడి మొత్తం పెట్టిన తర్వాత వర్షాభావ పరిస్థితులు నకిలీ విత్తనాల ప్రభావం చేత దిగుబడుపై తీవ్ర ప్రభావపడుతుంది. అందుకే రైతులను కొన్ని మెళుకువలు పాటించేలా అధికారులు చైతన్యం చేయాల్సి ఉందని రైతు సంఘాలు కోరుతున్నాయి.

ప్రభుత్వ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఎంపీపీ బరిగల సుదర్శన్

నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ప్రతి బి.ఆర్.ఎస్ కార్యకర్తల పైన ఉందని ఎంపీపీ బరిగల సుదర్శన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాలుతో కలిసి మండల లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. వడియాల్ గ్రామానికి చెందిన బంగరమ్మ 5,000 రూపాయల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్, శ్రీనివాసులు, ఉపసర్పంచ్ తిరుపతి నాయక్, సురేష్, ఉదయ్ కుమార్ వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ రాజు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం శ్రీ చైతన్య రెండో బ్రాంచ్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల బుక్స్ స్టేషనరీ వస్తువులను పట్టణంలో గల రెండవ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ ముందు అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులను ఫీజులలో రూపంలో విద్య సంస్థల యజమానులు పీడిస్తున్న విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని అదేవిధంగా, ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అని అన్నారు ఈ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, సురేష్,నరేందర్, భానుచందర్,ప్రకాష్ ,తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యలపై దశల వారి పోరాటాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం మూడు దశల ఆందోళన పోరాటాన్ని జయప్రదం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాందాస్, నరసింహ కిష్టయ్య, మృత్యుంజయ నాయుడు సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ మూడు దశల పోరాటానికి పిలిపించిందని తెలిపారు. మొదటి దశలో 5 జూలై రోజు ఎస్ టి ఓ, డి టి ఓ కార్యాలయాల ముందు నిరసన నిర్వహించి అధికారులకు సమస్యల మెమొరాండం ఇస్తామని తెలిపారు. రెండవ దశలో జూలై 20 న జిల్లా కేంద్రాల్లో ధర్నా/నిరసన నిర్వహిస్తామని, మూడవ దశలో ఆగస్టు మొదటి వారంలో మహాధర్నా ఉంటుందన్నారు. జులై 5వ తేదీన జిల్లా డిటిఓ కార్యాలయం ముందు జరుగు ధర్నాలు పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

8వ జల్సే ఫైజానే కాజ్మియా ధార్మికసభ

- హజరు కానున్న మత పెద్ద హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలోని భూత్పూర్ మండల కేంద్రంలోని జామీయ మజీద్ ఆవరణలో ఈనెల 8వ తేదీన రాత్రి 8.30 గంటలకు ఫైజానే కాజ్మీయ ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు బజ్మే అంజుమనే ఖాద్రియ కాజ్మియా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జహంగిర్ పాషా ఖాద్రీ తెలిపారు. జిల్లా కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడారు. భూత్పూర్ సిల్ సిలాయే ఖాద్రియ కాజ్మియా ఆధ్వర్యంలో జరిగే ఈ ధార్మిక సభలో ముఖ్యవక్తగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ధార్మికవేత్త షహెజాదే గౌసే ఆజం హజ్రత్ అల్లమా సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ అల్ మరూఫ్ అలీ పాప హాజరై సందేశం ఇస్తారని తెలిపారు. అదే విధంగా కొత్త కోటకు చెందిన మత పెద్ద మౌలానా అబీద్ హుస్సేన్ ఖాద్రీ, జామియా నిజా మియా కు చెందిన మౌలానా ఇఫ్టేకార్ అహ్మద్ ఖాద్రీ పాల్గొని ధార్మిక సందేశాలు ఇస్తారని తెలిపారు. అంతకుముందు రాత్రి 8 గంటలకు భూత్పూర్ మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ధార్మిక సభలో పాల్గొనేవారికి భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ ధార్మిక సభకు ఉమ్మడి జిల్లాలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ అసాద్ ఖాద్రి, రఫీ ఉల్లా ఖాద్రి, అక్తర్ ఖాద్రి, ఆలీం ఖాద్రి , రహీం ఖాద్రి, సయ్యద్ అబ్దుల్ ఖుద్దుస్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

నవ తెలంగాణ- జడ్చర్ల

పట్టణంలోని పలువార్డులలో గల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ దొరిపల్లి లక్ష్మిరవిందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని 03 వ వార్డ్ లో పర్యటించిన ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా నీళ్ల ఎన్ని రోజులకు వస్తున్నాయి అంటూ, డ్రైన్ లను ఎన్ని రోజులకు శుభ్రం చేస్తున్నారు అని అడగడం తో వారు మూడు రోజులకు ఒక్కసారి నీళ్లు వస్తున్నవి వార్డులో ప్రజలు తెలిపారు. వాటర్ సప్లయర్ యాదయ్య తో రికార్డ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దేశవాళి సతీష్ కుమార్, వార్డు సభ్యులు జాంగీర్, సత్తయ్య, వెంకటేష్, రవి, నిరంజన్, మహబూబ్, రాము, అమీర్, ఈదయ్య, రైసా, బీ,రామంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి..

నవ తెలంగాణ వెల్దండ

దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చెర్కూరు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, రాగాయి పల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,పోచమ్మ గడ్డ తండా సర్పంచు వరలక్ష్మి పంతుల నాయక్ అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేంద్రంలో ని ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి పార్టీ కార్యకర్తలు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఖమ్మంలో జరిగిన జన గర్జనతో మరింత జోష్ పెరిగిందని అన్నారు . ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో కల్వకుర్తి లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురోతుందని వారు అన్నారు. వంశీ చంద్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం వీరి ఆధ్వర్యంలో పని చేస్తామని కార్యకర్తలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి మాజీ సర్పంచ్ లాలు నాయక్, వెంకట్ నాయక్, లాలు నాయక్, భైరపూర్ వార్డ్ సభ్యులు వెంకటయ్య, కోటేష్,భీమ్యా నాయక్, తరుణ్ స్వామి, ఘన్సీరం, లోక్య నాయక్, యస్ టి సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జైరాం, భీముడు, కృష్ణ, నర్సింగ్ నాయక్, చంద్ర శేఖర్, కొండల్, గంగిరామ్, చందర్, నరేందర్, మున్నా, నాగ, దేవేందర్, రమేష్ నాయక్, మహేష్, అల్లాజీ, వాల్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై కు ఫిర్యాదు..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగడ్ల గ్రామంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పై గ్రామస్తులు బాల కిష్టయ్య గౌడ్ , పీర్ల చావిడి వద్ద ప్రభుత్వ స్థలం ఆక్రమణ గురవుతుందని మన మైనారిటీ నాయకులు , చౌదుర్ పల్లి గ్రామంలో జీ పి వాటర్ ట్యాంకర్ ను సొంత అవసరాలకు ఇస్తున్నారని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్ కు ఫిర్యాదు పత్రాలు అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల ప్రత్యేకాధికరి పేర్కొన్నారు. సమావేశంలో మండలాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ - వెల్దండ

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్దండ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి బాయి అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో రెండవ విడత బడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తమ పాఠశాలలో చేరాలని విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి..

వెల్దండ : మండల పరిధిలోని పోతే పల్లి గ్రామానికి చెందిన ఉడత అల్లాజి (38) సోమవారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలోని వాటర్ ప్లాంట్ లో చాక్ కు గురై మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. సాయంత్రం సమయంలో వ్యవసాయ పొలంలోని వాటర్ ప్లాంట్ కెళ్ళి ఆటోలో వాటర్ క్యాన్లలో నీటిని ఇంటికి వస్తానని చెప్పి వాటర్ ప్లాంట్ దగ్గరికి వెళ్ళినట్లు అల్లాజి భార్య తెలిపారు. కొద్దిసేపటి తర్వాత అల్లాజీ భార్య మంజుల అల్లాజికి ఫోన్ ఎంత చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి చూడగా అప్పటికే విద్యుత్ షా గురై అపస్మారక స్థితికి చేరుకున్న అల్లాడిని చూసింది. విద్యుత్ షా గురై నట్లు గ్రహించిన అల్లాజి భార్య స్థానికుల సహాయంతో చికిత్స కోసం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. కల్వకుర్తి ఆసుపత్రి వైద్యులు అల్లాజీ కి వైద్య పరీక్షలు నిర్వహించి అల్లాజీ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య మంజులతో పాటు ఇద్దరు కొడుకులు ఉన్నట్లు సమాచారం.

పోలీసులకు అభినందనలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఓ మహిళ కిరాణం సరుకుల కొచ్చి ఫోన్ గుర్తు తెలియని వ్యక్తి తీయడంతో తిరిగి నిమిషాల వ్యవధిలో పోలీసులు ఫోన్ ను గుర్తించి అప్పజెప్పిన సంఘటన సోమవారం చోటుచేస్తుంది...తిమ్మాజిపేట మండలం మారెపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఓ కిరాణం షాప్ లో సరుకులు తీసుకుంటుండగా ఆమె ఫోన్ ను ఓ గుర్తుతెలియని వ్యక్తి అపహరించడు. చుట్టుపక్కల ఎంత వెతికిన కనిపించకపోవడంతో మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది వెంటనే ఎస్సై శంషోద్దీన్ స్పందించి తన సిబ్బందిని ఫోన్ వెతకమని ఆదేశించడంతో కానిస్టేబుల్ బాలస్వామి వెంటనే వెళ్లి ఆ ప్రదేశంలో ఉన్నవారిని విచారించి ఫోన్ తీసుకున్నవాని గుర్తించి ఆమెకు అప్పచెప్పారు. ఆ ఫోన్ విలువ రూ.20 వేలు ఉంటుందని తెలిపారు. ఫోన్ పోయిన వెంబడే స్పందించి ఆమె ఫోన్ అప్ప చెప్పినందుకు పలువురు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా సంబంధిత తహసిల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఫిర్యాదుదారు సమస్యను వారికి తెలియజేస్తూ సదరు ఫిర్యాదును తక్షణమే పరిష్కరించాలని, అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో అన్ని స్థాయిలలో జాప్యం చేయవద్దని చెప్పారు. రెండవ విడత గొర్రెల పంపిణీకి వచ్చిన దరఖాస్తులను తాహసిల్దార్లు, ఎంపీడీవోలు ధ్రువీకరించాలని, దరఖాస్తులను కులం, గ్రామంలో నివసిస్తున్నది లేనిది ,ఇతర నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ సోమవారం భూములకు సంబంధించిన ఫిర్యాదులు ,వ్యక్తిగత ఫిర్యాదులు, పెన్షన్ మంజూరు, ఉద్యోగం, పారిశుద్ధ్యం, హాస్టల్లలో సీట్ల కేటాయింపు, తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 2021- 22 సంవత్సరానికి సంబంధించి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రూపొందించిన హ్యాండ్ బుక్ ను విడుదల చేశారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ కే. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,ఆర్డీవో అనిల్ కుమార్, జెడ్పి సీఈఓ జ్యోతి ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్, డిఆర్ డి ఓ యాదయ్యసి పి ఓ దశరథం, జిల్లా అధికారులు ,ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

పేదలకు ఉపయోగపడని జీవో నెంబర్ 58

- మహబూబ్ నగర్ కలెక్టరేట్ ముందు మహాధర్నా
- వ్య. క. సం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు



నవ తెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలకు ఉపయోగపడకుండా జీవో నెంబర్ 58 ని మూసేశారని ఇంట్లో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి 58 జీవ ప్రకారం ఇంటి స్థలం 125 గజాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాముల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కు ఇంట్లో ఇండ్ల స్థలాలు గృహలక్ష్మి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద .పేదలు ఇల్లు నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి సమగ్ర సర్వే నిర్వహించి రాష్ట్రంలో 22 లక్షల మంది ఇండ్లు లేని వారు ఉన్నారని ప్రభుత్వమే లెక్కలు చెప్పాయి అన్నారు కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంచిన ఇండ్ల సంఖ్య కేవలం 50,000 మాత్రమేనని అన్నారు ఇప్పటికీ ఇండ్లు ఇళ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేదలు ఉన్నారని తెలిపారు తక్షణమేందరికీ ఇంట్లో ఇళ్ల స్థలాలు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రమేర్పడి తొమ్మిది సంవ త్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదు అన్నారు కుటుంబాలు ఏరుబడి యేండ్ల తరబడి .కార్డు లేక లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు అరువులు అందరికీ అరుహులందరికీ రేషన్లన్ కార్డులు.మంజూరు చేయాలన్నారు. 57 సంవత్సరాల .నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వాలని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా.పేదలు గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని తెలిపారు లేని పక్షాన రాన కాలంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సీతారామారావుకి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు,"కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కురు మయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షులు పి జగన్.సిఐటియు జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్ , మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనురాధ ,వి పద్మ ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు భాను ప్రసాద్ ,సిఐటియు పట్టణ నాయకులు రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు, జిల్లా నాయకులు శివనీల, పాండు, ఏం రాములు ,కురుమూర్తి, కేవీపీఎస్ జిల్లా నాయకులు లక్ష్మీదేవి ,ఆదివిష్ణు ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



2వ విడత గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలి: జిఎంపిఎస్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకా దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేపక పెంపకదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లే గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురు మలకు గొర్రెల పంపిణీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రాష్ట్రం మొత్తంగా 730000 మంది లబ్ధిదారులుగా గుర్తించింది. మొదటి విడత సుమారుగా మూడున్నర లక్షల మందికి గొర్రెల పంపిణీ చేసిందన్నారు. మిగతా రెండో విడుత రాష్ట్రంలో 80 వేల మంది డిడిలు కట్టారన్నారు. ఇందులో 1500 మందికి పంపిణీ చేశారు. రెండో విడత డీడీలు కట్టడానికి చాలామంది కాపర్లు అప్పులు చేసి డీలర్ డీడీలు కట్టారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలలో ఒక్క యూనిట్ లో మూడు నాలుగు గొర్రెలు చనిపోతున్నాయన్నారు. దూర ప్రాంతాల నుండి గొర్రెలను తీసుకురావడంతో ఈ విధంగా నష్టం వాటిల్లుతుందన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీగా చేపట్టాలన్నారు. డీడీలు కట్ అయిన ప్రతి ఒక్కరికి వెంటనే పంపిణీ జరిగేటట్లుగా చూడాలని జిల్లా కలెక్టర్ రవి నాయక్ వినతి పత్రం అందించారు. రెండో విడత గొడవలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో గొర్రెల కాపరులు అందరిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. పాండు, శివ, యాదయ్య పాల్గొన్నారు.



ఇంటింటా ఇన్నోవేటర్ కరపత్రాల ఆవిష్కరణ

వనపర్తి : గ్రామ స్థాయిలో, వ్యవసాయ రంగంలో ఏదైనా ఒక నూతన ఆవిష్కరణ జరిగి ఉంటే వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నమోదు చేయించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఇంటింటా ఎన్నోవేటర్ కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను నూతన చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతిదీ ఆవిష్కరణ గా భావించడం జరుగుతుందన్నారు. నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో, గ్రామస్థాయిలో అనేకం జరుగుతుంటాయని, వాటిని తెలుసుకొని ఇంటింటా ఇన్నోవెటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 9100678543 అనే వాట్సప్ నెంబరు పంపించాలని సూచించారు. అన్ని ఆవిష్కరణలను హైదరాబాద్ లోని సాంకేతిక (ఐ.టి.) శాఖకు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడ్ గ్రౌండ్లో ఒక స్టాల్ పెట్టి ఆవిష్కరణ ను ప్రదర్శిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి నూతన ఆవిష్కరణలపై చర్చించడం, ఆవిష్కరణ ప్రదర్శించడం, ప్రజలకు అవగా హన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే నూతన ఆవిష్కరణలను ఇంటింటా ఇన్నోవేటర్‌లో నమోదు చేయించేందుకు యువత చొరవ తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్, డీ.ఆర్డీవో పీడీ నర్సింహులు, జెడ్పీ సీఈఓ శ్రావణ్ కుమార్, ఐటీ శాఖ నుంచి రమేష్, ఈ.డీఎం. విజయ్ పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై..బీఆర్ఎస్‌లో చేరిక : మున్సిపల్ చైర్ పర్సన్

కొత్తకోట : రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం కొత్తకోట పట్టణానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకులు పోతులపల్లి జనార్ధన్ సాగర్ మున్సిపల్ చైర్ పర్సన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరుతూ స్వాగతం పలుకుతున్నారని అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కొత్తకోట అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకలి తిరుపతి, పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్ రెడ్డి, నాయకులు అస్కని శ్రీనివాసులు, బుచ్చన్న సాగర్, ఆశన్న, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారుడికీ పదిహేను లక్షలు చెల్లించాలి

- తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ
- ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన

నవతెలంగాణ - వనపర్తి

ఇల్లు లేని ప్రతి లబ్ధిదారుడికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15 లక్షలు చెల్లించాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ సమీకృత కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ, ఎండీ జబ్బార్, జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని పేదలందరికీ ఇండ్ల సమస్య పరిష్కారం చేయాలన్నారు. వనపర్తిలో పేదలందరికీ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విచారించి, 2008 అక్టోబర్లో ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాదారులకు స్థలం చూసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంతో పాటు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15 లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలన్నారు. ఇంటి స్థలం ఇచ్చి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని సర్వే నెంబరు 974లో పీర్లగుట్ట, మఖ్బుగుట్ట, అప్పాయిపల్లి శివారు సర్వే నెంబరు 143, 145 లలో 2007 -08 లో వామపక్షాల పోరాట ఫలితంగా 685 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటి వారందరికీ స్థలాలు చూపలేదని, ఇప్పటికైనా సర్వే చేయించి హద్దులు చూయించాలన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని కోరారు. చిట్యాల రోడ్డులో గతంలో పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలిచ్చారని, అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని అట్టివారికి ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. పీర్లగుట్టలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, అప్పయ్యపల్లి శివారులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీగా ఉన్న వాటిని ఈ పట్టాదారులకు అర్హులైన పేదలకు అప్పగించాలన్నారు. మఖ్బుగుట్టలో చదరం చేయించి వసతులు కల్పించి ఇంటి నిర్మాణం కోసం 15 లక్షలు ఇవ్వాల న్నారు. శాంతినగర్ కాలనీ ఎనిమిదో వార్డులో పేదలు 15 ఏండ్లు గా ఇండ్లు నిర్మించుకొని



ఉన్నారన్నారు. రోడ్లు, నీటి వసతి కల్పించాలన్నారు. అమరచింతలో దుబాయ్ కుంటలో గత 10 నెలలు గా పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. వీరికి స్థలం చూపి ఇంటి నిర్మానాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో గతంలో పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు పేదలకు పంచాలన్నారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, ఏ.లక్ష్మీ, సాయి లీల, పరమేశ్వరాచారి, ఎం.రాజు, నిక్సన్, డీ. కురు మయ్య, ఆర్.ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 15 ఫిర్యాదులు

వనపర్తి రూరల్ : సోమవారం జరిగిన పోలీస్ ప్రజావాణికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 15 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణికి భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు 10 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు 2 భూ సంబంధిత ఫిర్యాదులు3 అందాయని తెలిపారు.

ప్రతి దళితుడికి 'దళిత బంధు' ఇవ్వాలి

- దళిత హక్కుల పోరాట సమితి

ఆత్మకూరు : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ దళిత బంధు పథకం వర్తింపచేయాలని దళిత హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కోశాధికారి ఏ రవీందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు భాగంగా సోమవారం అమరచింత తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహసీల్దార్ షేక్ చాంద్ పాషాకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, శ్యామ్ సుందర్, సౌలు ,దేవరాజు, రవి, మోష ,ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

సాయిచందుకు ఘన నివాళి



ఆత్మకూర్ : అమరచింత పట్టణంలో ఇటీవల మరణించిన గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచందు ఇంటికి సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేరుకొని సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి చందు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, అమరచింత బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదివేల కృషి చేయాలి

వనపర్తి రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదివేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన విద్యాశాఖ చేపట్టిన పఠనోత్సవం సందర్భంగా ఎంఈఓలు హెడ్మాస్టర్లు , నోడల్ అధికారులు , ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు , సీఆర్ టీ , సీఆర్‌పీలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి తరగతి గదిలో బాగా చదివే విద్యార్థులను, ఆగి ఆగి చదివే విద్యార్థులను, అసలు చదవని విద్యార్థులుగా విభజించుకోవాలన్నారు. ఈ విద్యార్థులందరినీ జూలై 31 లోగా అన్ని రకాల సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్లం, హిందీ, తెలుగులో 100శాతం ధారాళంగా చదివే విధంగా తయారు చేయాలని పేర్కొన్నారు.

ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి : రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్టోబర్ 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించుకునే విధంగా విస్తృత అవగాహన, ప్రచారం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమ వారం ప్రజావాణి హాల్లో అందరూ జిల్లా అధికారులకు ఎన్నికల సన్నద్ధత పై పలు సూచనలు చేశారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేరు నమోదు లేకుండా ఏ ఒక్కరూ లేకుండా చూడాల్సిన బాధ్యత తాహసీల్దార్, డీటీలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. అదేవి ధంగా స్వీప్ యాక్టివిటీ లు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి కళాశాల వద్ద ఓటు నమోదు అవగాహన సదస్సులు నిర్వహించి ఫారం -6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా ఓటరు ఇక్కడి నుంచి వేరే నియోజకవర్గానికి మారిన లేదా చనిపోయిన వారి పేర్లు ఓటరు జాబితాలో క్షుణ్ణంగా పరిశీలించి తొలగించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారి తన విధులను నియమ, నిబంధనలను అనుసరించి మాత్రమే నిర్వర్తించాల్సి ఉంటుందని ,అనుమానాలు ఉంటే ఒకటికి రెండు సార్లు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ర్యాంప్ లు ఉండాలని తెలిపారు. అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, సీపీఓ వెంకటరమణ, పీడీ. డి.ఆర్.డి. ఓ నర్సింహులు,జెడ్పీ సీఈఓ శ్రావణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం అధికారుల ప్రధాన కర్తవ్యం

ప్రజా సమస్యలు పరిష్కరించడం అధికారుల ప్రధాన కర్తవ్యంగా భావించాలని, ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఫిర్యాదులు స్వీకరించే ముందు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ ఫిర్యాదుల జాబితాను శాఖల వారీగా చదివి వినిపించారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తనతో సంప్రదించాలని అంతే తప్ప పెండింగ్ పెట్టడానికి వీలు లేదని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్‌తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ లో అత్యధికంగా చందాదారులను చేర్పించి ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు రెడ్ క్రాస్ అధికారి ఖాజా ఖుతుబుద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రవి శంకర్‌ను సన్మానించారు. ఈ వారం ఉత్తవ సేవలకు గాను అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, జడ్పి సి. ఈ. ఓ శ్రావణ్ కుమార్, సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ రాజేష్‌లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు.

చెప్పుతో కొట్టాడని...హత్య


కొత్తకోట : చెప్పుతో కొట్టాడని... హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. వివరాలు ఇలా ఉన్నాయి.. మూడు సంవత్సరాల క్రితం భార్య చనిపోవడంతో కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రవీందర్‌గౌడ్ భార్యను చంపిన కేసులో జైలుకు వెళ్లాడు. భార్య చనిపోయినప్పుడు గ్రామస్తులతో పాటు భారతయ్య చెప్పుతో కొట్టాడన్న విషయాన్ని మనసులో పెట్టుకున్న రవీందర్‌గౌడ్ ఎలాగైనా నన్ను చెప్పుతో కొట్టిన భారతయ్యను చంపాలని పథకం పన్నాడు... జైల్లో ఉన్నప్పుడు మహమ్మద్ షఫీ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. జైలు నుంచి విడుదలై వచ్చిన రవీందర్‌గౌడ్ గత నెల 26న తన సొంత కారులో రామకృష్ణాపురం వెళుతుండగా భారతయ్య ఆటో కోసం అప్పరాలలో ఎదురుచూ స్తుండగా.. ఇది గమనించిన రవీందర్‌గౌడ్ నేను ఊరికే వెళు తున్నాను .. రా పోదాం అని కారులో ఎక్కించుకొని మెడకు టవల్ భిగించి, రాడుతో కొట్టి చంపేశానని నిందితుడు తెలిపారు. గత నెల 27 న మృతుని తమ్ముడు మొగులన్న తన అన్న కావలి బారతయ్య జూన్ 26 నుంచి కనిపించడం లేదంటూ కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఆ కోణంలో విచారణ చేపట్టగా భారతయ్య హత్య మిస్టరీ బయటపడింది. బారతయ్యను చంపి శవాన్ని కర్నూలు జిల్లా కల్లూరు మండలం కొల్లంపల్లి తండా సమీపంలోని గుట్టల మధ్య పడవేసి పెట్రోల్ పోసి తగలబెట్టానని రవీందర్‌గౌడ్ పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పచెప్పారు. రవీందర్‌గౌడ్‌తో పాటు మహమ్మద్‌షఫీని రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు. కేసును ఛేదించినవారిలో కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకటస్వామి, చంద్ర మోహన్, కుర్మయ్య గౌడ్,మురళి, సాయిబాబా, యుగంధర్, మహేష్ ఉన్నారు.

తులసి చెందుపై బెధిరింపు కాల్స్ సరికాదు

- రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ బొల్లి ఆదామ్ రాజు

వనపర్తి రూరల్ : స్వతంత్ర జర్నలిస్టు తులసి చందుపై బెధిరింపులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్వేచ్ఛ జేసికో కన్వీనర్, బొల్లి ఆదామ్ రాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి ంచారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మురళీధర్ జన విజ్ఞాన వేదిక ప్రజాకవి జనజ్వాల, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు హాజరయ్యారు. రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ బొల్లి ఆదామ్ రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో" ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష పార్టీలు ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉంటాయని, అలాగే లౌకిక ప్రజాస్వామ్యంలో ప్రజాసంఘాలు, కుల, కళాకారులు, రచయితలు, మేధావులు, హేతు వాదులు, నాస్తిక వాదులు, అభ్యుదయవాదులు, అంబేద్కర్ వాదులు, జర్నలిస్టులు, ప్రతి ఒక్కరికీ భావ ప్రకటన స్వేచ్ఛను ప్రతిష్టించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. అరాచకాలపై ఎప్పటికప్పుడు నిర్భయంగా నిజాలను తెలియజేస్తున్న ఆమెను బెదిరింపులకు ఫేక్ ఐడీలతో ట్రోల్ చేస్తూ అసభ్యకర మాటలతో ఆమెను వేధిస్తు న్నారని, వేధిస్తున్న మతోన్మాద దుండగులను శిక్షించాలని అన్నారు. తులసి చందుకు అండగ రాష్ట్రంలో" కవులు, మేధావులు, కళాకారులు, ప్రజా సం ఘాలు, అభ్యుదయవాదులు, హేతువాదులు, నాస్తిక వాదులు, అంబేద్కర్ వాదు లు, జర్నలిస్టులు, అందరూ కలిసి తులసి చందు కు అండగా సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే ఉత్తర ప్రదేశ్ సహరాన్ పూర్ జిల్లాలో భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, రావణ్ చంద్ర శేఖర్ ఆజాద్ పై జరిపిన మతోన్మాద దుండగుల దాడిని ఖండిస్తూ కాల్పులకు పాల్పడ్డవారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ పీడి త సమాజం కోసం అంకితం భావంతో పోరాటం చేస్తున్న భీమ్ ఆర్మీ చీఫ్ రావణ్ చంద్రశేఖర్ ఆజాద్‌కు అండగా ఆయనపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డాక్టర్ మురళీధర్ అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సెక్రటరీ డీ కృష్ణయ్య , తెలంగాణ జర్నలిస్టుల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి రవి, డీటీఎఫ్ జిల్లా సెక్రెటరీ చిన్న రాములు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గణేష్, కే ఏ ఎన్ పీ ఎస్ జిల్లా కార్యదర్శి గోవిందు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం పరమేశ్వర చారి, జన విజ్ఞాన వేదిక జిల్లా సెక్రెటరీ బీ నరేందర్, పీ ఏ ఎస్ సభ్యులు ఎస్ శాంతన్న, ఐద్వా జిల్లా సంయుక్త కార్యదర్శి సాయిలీల, స్వేచ్ఛ జేఏసీ జిల్లా సభ్యులు మంద ప్రశాంత్, బహుజన మహాసభ జిల్లా నాయకులు సి కేశవులు, జిల్లా కన్వీనర్ నక్క రాములు యాదవ్, జిల్లా నాయకులు బి ఎల్లయ్య, జిల్లా నాయకులు గద్దాల చెన్నయ్యలు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తికి సపరిచర్యలు



పెబ్బేరు : మండలంలోని గుమ్మడంలో ఒరిస్సా రాష్ట్రంకు చెందిన దీపక్ అనే వ్యక్తి గ్రామంలో మతి స్థిమితం కోల్పోయి తిరుగుచుండగా గ్రామానికి చెందిన ఈరపోగు రాముడు, దినపత్రిక విలేఖరి శ్రీకాంత్ ఆ వ్యక్తిని చేరదీసి, కడుపునిండా భోజనం పెట్టించి, జడలు కట్టిన వెంట్రుకలను క్షవరం చేయి ంచి, అనంతరం గ్రామ యువకుల సహకారంతో స్నానం చేయించి, కొత్త బట్టలు ధరింపజేశారు. ఆయన వివరాలు సేకరించగా తాను ఒరిస్సా రాష్ట్రం లోని రాయపూర్ కు చెందిన వ్యక్తిని, గతంలో విష్ణు ఆటోమొబైల్స్ లో పనిచేశానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, గాండ్ల శివ,బల్లారు రాములు, ఉప్పరి సాయి మి, తౌండ బలరాముడు తోద్పాటు అందించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
మంగళవారం 04 జూలై 2023

ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు : కలెక్టర్

నవతెలంగాణ కందనూలు

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టవద్దని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 300 దరఖాస్తులను స్వీకరించారు. అందులో ధరణికి సంబంధించినవి 250 దరఖాస్తులు రాగా 50 దరఖాస్తులు వివిధ సమస్యలపై డిఇఓ, పంచాయతీ రాజ్, మున్సిపల్, గిరిజన, సివిల్ సప్లై ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డిఆర్డిఏ పిడి నర్సింగ్ రావు, సిపిఓ భూపాల్ రెడ్డి, కలెక్టర్ పిఏస్ ఖాజా మైనుద్దీన్, ఈడియం నరేష్, ధరణికి సంబంధించిన ఆపరేటర్లు పాల్గొన్నారు.



గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి



నవతెలంగాణ- పెంట్ల వెల్లి

మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పెంట్ల వెల్లి గ్రామ ప్రజలు బయల్దేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం సర్వే నెంబర్ 22, 27లోదాదాపు14ఎకరాల భూమిని కొనుగోలు చేసింది అంటి భూమిని పేద ప్రజలకు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఆయన దుయ్యబట్టారు.వందలాది మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొన్నారు గుడిసెలు వేసుకున్న పెదలందరికి ఇండ్ల స్థలాల పట్టాలు వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు హనుమంతు, ప్రజలు పాల్గొన్నారు.

సిక్లీ సెల్ అనిమియాను ముందే గుర్తించాలి

- మండల వైద్యాధికారి స్వప్న

నవతెలంగాణ - తిమ్మాజిపేట

సిక్లీ సెల్ అనిమియా అనే వ్యాధిని పిల్లల్లో ముందే గుర్తించాలని మండల వైద్యాధికారి స్వప్న అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు సిక్లీ సెల్ అనిమియా పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్వప్న మాట్లాడుతూ సిక్లీ సెల్ అనీమియా అనేది ఇది వంశపార్యం పరంగా వచ్చే వ్యాధి అని ముఖ్యంగా మన శరీరంలో ఉండే ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటాయన్నారు. ఈ వ్యాధి గ్రస్తుల ఎర్ర రక్తకణాలు కొడవలి ఆకారంలో ఉంటాయి. ఈ కొడవలి ఆకారంలో ఉన్నవి రక్త ప్రసరణలో ప్రతిభందంకంగా తయారై కొన్ని సందర్భాలలో గుండె నొప్పి రావడానికి దారితీస్తుందని తెలిపారు. మొదటి దశలోనే దీన్ని గుర్తించి అరికట్టాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఎంపిటిసి లీలావతి మండల విద్యాధికారి శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు , గౌస్ సిబ్బంది సునంద చంద్రకళ స్వప్న, సాలేహ సుల్తానా, ఆశ వర్కర్లు ఉన్నారు

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు వినీత ఎంపిక

నవతెలంగాణ- కందనూలు



రాష్ట్రస్థాయి ఫుట్బాల్ జట్టుకు సిఎన్ఆర్. విద్యార్థిని డి వినీత(7వ తరగతి) జులై 2 జడ్చర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ సెలక్షన్లో సోమవారం ఎంపిక చేశారు. జులై 8 నుంచి 11వ తేదీ వరకు నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి ఫుటబాల్ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ సి భాస్కర్ రావు చంద్రకళ, హెచ్ఎం కవిత, కరస్పాండెంట్ రాజశేఖర్ శర్మ యాజమాన్యం ఫసియుద్దీన్ వెంకటేశ్వరరావు వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నరేష్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా విద్యార్థిని అభినందించారు.

ప్రైవేటు వ్యక్తుల రియల్ ఎస్టేట్ వెంచర్ల అభివృద్ధి కోసం మార్చడం మానుకోవాలి

కొల్లాపూర్ రూరల్ : ప్రైవేటు వ్యక్తుల రియల్ ఎస్టేట్ వెంచర్ల అభివృద్ధి కోసం మార్చడం మానుకోవాలని తెలంగాణ దళిత దండు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బచ్చల కూర బాలరాజు అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం మార్పు ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయడమే.కొల్లాపూర్ నటనడమా ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యక్తుల కొరకు తరలించడం ప్రజలకు ఇబ్బందులు గురి చేయడమే, ప్రభుత్వ కార్యాలయం కావాలనుకుంటే ఎంపీడీవో ఆఫీస్ పక్కన నిర్మాణంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వాడుకుంటే మంచి ఉంటదేమో అని ప్రజలు కోరుకుంటున్నాను. కొందరు ప్రైవేటు వ్యక్తుల రియల్ ఎస్టేట్ వెంచర్ల అభివృద్ధి కోసం మార్చడం మానుకోవాలని డిమాండ్ చేశారు. వృద్ధులుకు, మహిళలకు ఇబ్బందికి గురవుతారు, రిజిస్ట్రేషన్ చేయించుకునేటప్పుడు స్మశాన వాటిక దాటి వెళ్లడం మంచిది కాదదన్నారు. వాళ్ల నమ్మకాన్ని కూడా స్థానిక ఎమ్మెల్యే పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమ్మె నోటీసులు అందజేత



కోడేరు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై ఆరవ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్టు సోమవారం కోడేరు ఎంపీడీవో శ్రవణ్ కుమార్ కు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు తరఫున సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాయిబాబు, మండల అధ్యక్షులు రాములు, నాయకులు మహేష్, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అర్హులైన ఒకరో బార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని కనీస వేతనం 24000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా తమకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లింగమయ్య గారి తండ్రి దశ దినకర్మ

నవ తెలంగాణ - ఉప్పునుంతల

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం పరిధిలో వెల్టూర్ గ్రామానికి చెందిన నాయకుడు మాజీ సర్పంచ్ గుండెమోని లింగమయ్య గారి తండ్రి దశ దినకర్మ జరిగింది. కార్యక్రమానికి హజారైనా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ , మండల అధ్యక్షుడు కట్ట,అనంత రెడ్డి ,గ్రామ నాయకులు,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం: ఏపీఎం

నవతెలంగాణ - తాడూర్



పేదరిక నిర్మూలనే లక్ష్యమని ఏపీఎం తిరుపతయ్య అన్నారు. సోమవారం మహిళా సమైక్య ఆవరణంలో నూతన ట్రాక్టరుకు ఎంపీపీ శివలీల చేతిలో మీదగా పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం తిరుపతయ్య మాట్లాడుతూ తాడూరు మండల మహిళా సమాఖ్య నూతన ట్రాక్టర్ ను కొనుగోలు చేసి పేద రైతులకు అతి తక్కువ ధరతో అద్దెకు లభించునని అన్నారు. రైతులకు బయట వ్యక్తుల కన్నా తక్కువ ధరలకు అద్దెకు లభిస్తాయని అన్నారు. 9 నాగంళ్లకు 900 పవర్ విడర్ కు 200 రోటవేటర్ గంటకు 1200 బోన్సియర్ 600 విత్తనాలు నాటే యంత్రానికి 900 ఇలా తక్కువ ధరలకే లభిస్తాయని కావాల్సిన రైతులు మండలి మహిళా సమైక్య వాళ్లను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామ్మోహన్ రావు ఎంపీ ఓ వ్యవసాయ అగ్రికల్చర్ అధికారి రమేష్, సీసీలు పద్మజ, లక్ష్మయ్య ,అంతారం గ్రామ సర్పంచ్ జయమ్మ, వీబీ కే లు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- ప్రజా సంఘాల పోరాట వేదిక

నవ తెలంగాణ - కందనూలు

నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇండ్ల స్థలాల పంపిణీ జీఓ ను పునరుద్ధరించాలని ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉన్నదన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల





పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదని ఆ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వ నిర్బంధ వెంటనే ఆపాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని నిరుపేద లకు స్థలం కేటాయించి కనీసం ఐదు లక్షల నిర్మాణ వ్యయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు బి ఆంజనేయులు ,ఆర్ శ్రీనివాస్, పర్వతాలు ,బాల్‌రెడ్డి, శ్రీనివాస్ ,కందికొండ గీత, ఈశ్వర్, బాలస్వామి, కాశన్న, శివ వర్మ, బాలీశ్వర్, అశోక్ ,నవీన్, భాస్కర్ ,చంద్రమౌళి, శివకుమార్, జగన్ ,వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా..!

- నాయకుల మధ్య విభేదాలకు తావులేదు.
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉండడం సహజమని ఎన్నికల నాటికి అవి సమసిపోతాయని చెప్పారు. పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినప్పటికీ ఖమ్మం జిల్లాలో నిన్న జరిగిన రాహుల్ గాంధీ సభకు ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చారని ఆయన గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వితంతులకు 4వేల పింఛన్ ఇస్తామని ఆయన చెప్పారు. రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు అనేక వరాలు ప్రకటించారని గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఈసారి కల్వకుర్తి కోటపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. పార్టీ



అధినాయకత్వం ఆదేశాల మేరకు నియోజవర్గంలోని కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల ప్రజలలో ఉన్న భ్రమలు పూర్తిగా తొలగిపోయాయని రాబోయే ఎన్నికలలో ఆయనను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని ఆయన మండిపడ్డారు. పత్రికలలో వచ్చినట్టుగా నాయకుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ప్రతి హామీని వందకు వంద శాతం అమలు చేస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు నిజాముద్దీన్, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు బాలరాజు, అసెంబ్లీ కార్యదర్శి జంగయ్య, సేవాదళ్ అధ్యక్షులు యాదయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలివ్వాలి

- జూలై 5 అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె
- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్

నవతెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని కనీస వేతన 26,000 అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ మాట్లాడుతూ దాదాపు తొమ్మిది మాసాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అని రంగాల కార్మికులకు పిఆర్సి వర్తింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం పిఆర్సి అమలు చేయకపోవడం కార్మికుల యొక్క కష్టాన్ని కాలరాయడమేనన్నారు. అందులో



భాగంగా కేవలం 1000 రూపాయల వేతనం పెంచి చేతులు దులుపుకోవడం కాదని 30శాతం పీఆర్సీ అమలు చేసి కనీస వేతన 26,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 30శాతం పిఆర్సి అమలు చేసి కనీస వేతనం 26,000 చెల్లించాలని లేదంటే జులై 5 అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె చేస్తామని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

పుస్తకాల దుకాణాలుగా మారిన ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు : ఏఐఎస్ఎఫ్

కందనూలు : నాగర్ కర్నూల్ అంబేద్కర్ చౌరస్తా లో ప్రైవేట్ కార్పొరేట్ యజమానుల దిష్టిబొమ్మ దగ్నం సోమవారం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ యూనిఫార్మ్ టై బెల్టు అని రకరకాల పేర్లతో పేద విద్యార్థులు అయినటువంటి తల్లిదండ్రుల దగ్గర వేలాది రూపాయలు వసూలు చేస్తూ టెస్ట్ బుక్స్ గాని నోట్ బుక్స్ గాని ఉన్నటువంటి ధరలకంటే రెండంతలుగా వసూలు చేస్తూ చదువు చెప్పాల్సినటువంటి పాఠశాలల్లో వీళ్ళ స్కూల్లో పేర్లతో టెస్ట్ బుక్స్ ను అమ్ముతున్నారు. అంతేకాకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వారి ముక్కులు పిండి లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారు పాఠశాలల్లో కనీస వసతులు లేకుండా ఇరుకు ఇరుకు తరగతి గదులలో కూర్చోపెట్టి ఆట స్థలం గాని మూత్రశాలలు గాని వెలుతురు లేనటువంటి తరగతి గదులలో విద్యార్థులకు చదువు బోధిస్తున్నారని తెలిపారు.



నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు పర్మిషన్లు లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ తమ ఇష్టానుసారంగా వివరిస్తున్నారు. దీనిపై అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా వారు పట్టించుకోకుండా మాటలకే పరిమితమయ్యారు తప్ప అధికారికంగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి మన జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో చేస్తున్నటువంటి దోపిడిని అడ్డుకట్ట వేసి పేద విద్యార్థులు అయినటువంటి తల్లిదండ్రులకు భారం మోపకుండా చర్యలు తీసుకోగలరని కోరుతున్నాము. లేనిచో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ప్రత్యక్ష కార్యాచరణలకు సిద్ధమవుతావని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి నరేష్, అధ్యక్షులు స్టీఫెన్, సోమశేఖర్, అరవింద్, మల్లికార్జున్, మధు, లక్ష్మణ్, లక్ష్మణ్, ఇతరులు పాల్గొన్నారు.

రైతులకు రైతుబంధూ అందేవిధంగా పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ- కందనూలు

పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం త్వరగా పూర్తి చేసి పట్టాలు పొందిన రైతులకు రైతుబంధూ అందేవిధంగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోడు పట్టాలు, గృహలక్ష్మి, రైతులకు ఎరువులు, విత్తనాల పంపిణీ, పామాయిల్ పంట సాగు, హౌజ్ సైట్ పట్టాల పంపిణీ, సి.యం.ఆర్ రైస్ సేకరణ, తెలంగాణకు హరితహారం, కులవృత్తుల వారికి లక్ష రూపాయల సహకారం, రెండవ విడత గొర్రెల పంపిణీ పై సమీక్ష నిర్వహించారు. లబ్దిదారుల నుండి దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి స్క్రూటినీ చేసి అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలనీ సూచించారు. రెండవ విడత గొర్రెల పంపిణీ పై మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖకు సంబంధం లేని జిల్లా అధికారులను గొర్రెల యూనిట్ల సేకరణకు నియమించాలని సూచించారు. జిల్లా అధికారుల



తో కూడిన బృందం నిర్దేశించిన స్థలాలకు వెళ్లి లబ్దిదారులకు నచ్చిన యూనిట్లను కొనుగోలు చేసి ప్రజా ప్రతినిధుల ద్వారా గ్రౌండింగ్ చేయించాలని తెలిపారు.

గ్రామ పంచాయతీలు, వైకుంఠ దామంలో మౌలిక సదుపాయాల కల్పన పై మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా నూతన గ్రామ పంచాయతీలకు స్థలం సేకరణ ప్రక్రియ పూర్తి చేసి భవన నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. ముఖ్యంగా ఇంకా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ప్రారంభం కానీ వాటిపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో 12 వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, 3723 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి.,6305 కాంప్లెక్స్ క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సరిపడ విత్తనాలు , ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని ఎలాంటి లోటు లేదని తెలియజేశారు. జిల్లాలో 103 ఎకరాల్లో 4307 మంది అర్హులైన ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ నిరుపేద లబ్దిదారులను గుర్తించి హౌజ్ సైట్ పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుని రానున్న వారం పది రోజుల్లో పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు.జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీకి 624 యూనిట్లకు గాను 24 యూనిట్లు అందజేయడం జరిగిందని, ఇతర రాష్ట్రాల్లో గొర్రెల కొనుగోలుకు వినియోగించనున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ నుండి అదనపు కలెక్టర్లు మను చౌదరి, మోతిలాల్, యఫ్.డి. ఒ విశాల్, జిల్లా అధికారులు నర్సింగ్ రావు,జివి రమేష్, శ్రీధర్ జీ, చంద్రశేఖర రావు, వెంకటేశ్వర్లు, రామ్ లాల్, కమలాకర్ రెడ్డి, ఆర్డీవోలు పాండు నాయక్ నాగలక్ష్మి రాజేష్ కుమార్ హనుమాన్ నాయక్ లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 06 ఫిర్యాదులు

నవతెలంగాణ - కందనూలు



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 06 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

ఉచిత దుస్తుల పంపిణీ



నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలంలోని పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి పాఠశాల డ్రెస్ కోడ్ పాటించి పాఠశాలకు రావాలని కోరారు ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పట్టుదలతో చదివి పదవ తరగతిలో మంచి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ చంద్రశేఖర్ నరసింహ కాశీనాథం పరశురాములు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు రాములు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, హైస్కూల్ చైర్మన్ శేఖర్, ఆది కొమ్ము దానయ్య, నాయకులు మల్లికార్జున్, చంద్రయ్య బాల నాగయ్య, రామ్ లక్ష్మణ్, రాముడు, టీచర్ కృష్ణ, పరశురాముడు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరికి వినతి

కోడేరు : కోడేరు మండల కేంద్రంలో గత కొంతకాలం నుంచి సమయానికి బస్సులు లేక ప్రయాణికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇక్కట్లకు గురి కావడంతో మండలంలోని కొంతమంది యువకులు ముందుకు వచ్చి వనపర్తి నుంచి కోడేరుకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరికి సమస్యలు వివరించి వినతి పత్రం అందజేశారు. దీనికి డిపో మేనేజర్ పరమేశ్వరి స్పందించి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని త్వరలో కోడేరుకు బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ ప్రజలు యువకులు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాములు కాకం లక్ష్మయ్య, సాయిరాం రెడ్డి, రాజు, పోశయ్య ఈశ్వర్ ,పుట్ట వెంకటస్వామి, నాగేశ్వర్ రెడ్డి, రాములు, జగన్, చిన్నారెడ్డి ఉన్నారు.

ఘనంగా జాతీయ డాక్టర్స్ డే వేడుకలు

నవ తెలంగాణ - కందనూలు



జాతీయ వైద్యుల దినోత్సవం సంధర్భంగా నాగర్ కర్నూల్ జనరల్ ఆసుపత్రి అవరణాలో జాతీయ డాక్టర్స్ డే వేడుకలను జనరల్ ఆసుపత్రి వైద్య ఉద్యోగుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరంటెండెంట్ డా.రఘు, అడిషనల్ సూపరింటెండెంట్ డా.సూర్య నారాయణ,ఆసుపత్రి పర్యవేక్షకులు డా.దశరథ్, అన్ని డిపార్ట్మెంట్స్ ఎచ్. ఓ.డి.లతో కేక్ కట్ చేయించిన జనరల్ ఆసుపత్రి వైద్య ఉద్యోగులు వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరంటెండెంట్ డా.రఘు మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ (1882 జూలై 1- 1962 జూలై 1) జయంతి (,వర్ధంతి) జూలై 1న భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవంగా పాటిస్తారనీ తెలిపారు.డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ 1, 1882 న జన్మించాడు. 1962లో అదే తేదీన మరణించాడు.80 సంవత్సరాల వయస్సు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1961 ఫిబ్రవరి 4లో భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం, భారతరత్న పురస్కారంతో సత్కరించిందని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని వైద్యులు తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ మన ఆసుపత్రికి వచ్చె ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలనీ సూచించారు.

ప్రతి నాయకుడు సైనికుడిగా పని చేయాలి

నవతెలంగాణ- బిజినేపల్లి



. మండలం పాలెం , గ్రామంల లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఆధ్వర్యంలో పాలెం, గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని, కార్యవర్గ సభ్యులను బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు మాట్లాడుతూ కమిటీలో ఎన్నుకున్న నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఒక సైనికుడిగా కంకణం పట్టుకుని పనిచేయాలన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈరోజు అప్పుల రాష్ట్రంగా అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, టిఆర్ఎస్, పార్టీ అధికారంలోకి రావడానికి చెప్పిన వాగ్దానాలు అన్ని తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్లదీస్తుందన్నారు. ఇలాంటి విషయాలన్నీ ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఆదివాసి రాష్ట్ర కార్యదర్శి వాల్య నాయక్ ,మరియు వార్డ్ మెంబర్ పాషా, గంగనమోని కురుమయ్య వెంకటేష్ గౌడ్, లట్టుపల్లి గ్రామ అధ్యక్షులు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో నల్లమల్ల విద్యార్థి ప్రతిభ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికే యులు మిరియాల కన్నయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని అమృత కుమారుడైన ఎం. సత్య తేజ నీట్‌లో రాష్ట్రస్థాయిలో 928వ ర్యాంకు సాధించి నల్లమల ఖ్యాతిని రాష్ట్ర స్థాయి లో నిలబెట్టాడని ఈ ప్రాంత వాసులు సాయి తేజను తల్లిదండ్రులు కన్నయ్య, అమృతలను అభి,నందిస్తున్నారు.

అనారోగ్యంతో స్వీపర్ మృతి

నవతెలంగాణ- తాడూర్

అనారోగ్యంతో ఎట్టిదారుపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ మహమ్మద్ జాంగిర్ మృతి (70) అతనికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు. ఇటీవల పక్షపాతం వచ్చి గత రెండు రోజుల క్రితం నాగర్‌కర్నూల్ ఏరియా హాస్పిటల్‌కి తీసుకువెళ్లగా సోమవారం మధ్యాహ్నం చనిపోయినట్లు పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. మండల పరిధిలోని ఉన్న ఉపాధ్యాయులు అందరూ అతని ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 130 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పింఛన్‌కు సంబంధించి 18 దరఖాస్తులు , భూ సమస్యలు , భూ సర్వే , ఎలక్ట్రిసిటీ , రెవెన్యూ , వివిధ శాఖల నుంచి 112 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని ధరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తున్న ప్రతిఒక్కరి ధరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీఓరాములు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ కె. సృజన అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై బాధితుల నుంచి వచ్చిన 15 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్‌స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిది లోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు.అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఫిర్యాదులలో భర్త వేధింపులకు సంబంధించి 2 , భూ వివాదాలకు సంబంధించి 4, చీటింగ్ కు సంభందించి ఒకటి, బెధిరింపులకు సంబంధించి రెండు, ఫోర్జరీ కు సంబంధించి ఒకటి, దొంగతనంకు సంబంధించి ఒకటి, పలుఅంశాలకుసంబంధించి నాలుగుఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు



నారాయణపేటటౌన్ : గురు పౌర్ణమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో శ్రీనివాస కాలనీలోని సాయిబాబా మందిరంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసులకు అంతా మంచి జరగాలని శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ఎస్పీ తెలిపారు.

పంటలను రక్షించాలని రాస్తారోకో



ఊట్కూర్ : జింకల నుంచి పంటలను రక్షించాలని కోరుతూ రైతులు సోమవారం మండల కేంద్రమైన ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర మక్తల్ – నారాయణ పేట్ ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వేసిన పంటలకు వేసినట్లే జింకలు పాడు చేస్తున్నాయని, దీంతో వేలాది రూపాయలు నష్టం వాలుతుందని, పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు, తాహసీల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కొంతమంది రైతులకు ప్రతినిధులు తహసిల్దార్ తిరుపతయ్య వెంట తీసుకుని వెళ్లి జిల్లా కలెక్టర్ కలిసి జింకల నుంచి పడుతున్న ఇబ్బందులను వివరించారు. కలెక్టర్ స్పందించి ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం రావాలి

గట్టు : రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం రావాలని బీఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షుడు బలిగేర రాజ, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మార్లబీడు సుధాకర్ ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరరాజ, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మార్లబీడు సుధాకర్, బీఎస్పీ గట్టు మండలం అధ్యక్షులు గట్టు వాసులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ బీసీలకు 70 సీట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని, రాబోయే రోజుల్లో మీ అందరి సహకారంతో బహుజన రాజ్యాధికారం తప్పకుండా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజనులు అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారని అన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



రక్తదాన శిబిరం విజయవంతం



నారాయణపేటటౌన్ : గురు పౌర్ణమి పురస్కరించుకుని స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని షిరిడీసాయి హనుమాన్ మందిరంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. రక్తదాన శిబిరాన్ని పుర చైర్ పర్సన్ గందే అనసూయ ప్రారంభించారు. ఈ సందర్భంగా పుర చైర్ పర్సన్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని అన్నారు. రక్తదానం చేసినచో ఆపదలో ఉన్న వ్యక్తికి ప్రాణదానం చేసిన వారు అవుతారని అన్నారు. సోమవారం స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని షిరిడీ సాయి హనుమాన్ మందిరంలో జరిగిన రక్తదాన శిబిరములో 43 మంది దాతలు రక్తదానం చేశారు. స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్నేహ మిత్ర మండలి సభ్యులు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. పలు సామాజిక కార్యక్రమాలలో స్నేహ మిత్ర మండలి పాల్గొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్ర మండలి సభ్యులు డాక్టర్ .బాలాజీ రావు, టౌన్ బిల్డర్ వెంకట్రాములు, మిర్చి వెంకటయ్య, సైదప్ప, గుత్తి రమేష్, తరుణ్ రామ్, మల్లేష్, మరియు పేట డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ శివచంద్ర గౌడ్, డాక్టర్ విశ్వనాథ్, మరియు షిరిడి సాయి హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

– రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.సాగర్



నారాయణపేటటౌన్ : పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, పేదోడి సొంతిల్లు కలగానే మిగిలిపోయిందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.సాగర్ విమర్శించారు. సోమవారం ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్య వక్తగా రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి టీ.సాగర్ హజరై మాట్లాడుతూ అర్హులైనా వారందరికీ రెండు పడకల గదుల ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల ఇవ్వాలని కోరారు. నారాయణపేట పట్టణంలో చాలామంది నిరుపేదలు సొంత ఇల్లును కట్టుకునే స్తోమత లేక కిరాయి ఇండ్లలో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబమే లేని మన ప్రధాని మోడీ రూ.467 కోట్లతో సొంతిల్లు నిర్మించుకున్నారు. తెలం గాణ లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఎందుకు ఇల్లు నిర్మించి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ గోపాల్ , సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామరెడ్డి ,బాల్‌రామ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప , బుడుగజంగాల జిల్లా అధ్య క్షులు సల్లా వెంకటేష్, ఆవాజ్ జిల్లా నాయకులు మహమ్మదలీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి తదితరులు మాట్లాడారు. అనంతరం వివిధ డిమాండ్లతో నాయబ్ తాహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

జోగులాంబ గద్వాల : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటస్వామి , వీ వీ నరసింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న , కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జీ. రాజు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసులు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో అర్హులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అలాగే గృహ లక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూ. 50 వేలు ఇవ్వాలని కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు , కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిలు తదితరులు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అల్లంపూర్ మండల కేంద్రంతో పాటు మానవపాడు, అయిజ , గట్టు , గొర్లఖాన్దొడ్డి, అలూరు , మల్దకల్లు , బిజ్వారం , గద్వాల పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో సర్వే నిర్వహించిన సందర్భంగా గ్రామాలు, పట్టణాలలో చాలామందికి ఇంటి స్థలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో ప్రజలు ఒక్కో ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు నివాసముంటున్నారని అన్నారు. మట్టి మిద్దెలు, పూరి గుడిసెలు, చిన్న చిన్న కొట్టాలు వేసుకొని వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ.. చలికి వణుకుతూ పలు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో, ఇల్లు నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని, ఇంటి జాగా లేని వారికి ఇంటి స్థలాలు ఇస్తామన్న హామీలు జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కడ కూడా అమలు కాలేదని అన్నారు. ఇప్పటివరకు ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో అధికారుల నుంచి స్పందన లేదని అన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన స్థలాల కూడా ఇప్పటివరకు పొజిషన్స్ చూయించడం లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, పభుత్వం స్పందించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి స్థలం ఇవ్వాలని, అలాగే గృహ లక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బీ నరసింహ , వెంకటేశ్వర్లు ఆటో సంఘం నాయకులు భాష , నాయకులు తిమ్మప్ప , మోష , ఆంజనేయులు , తిరుపతి, చంటి , నారాయణ, నర్సిములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఆశన్న , లక్ష్మన్న , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : అర్హులైన బీడీ కార్మికులకు ఇండ్ల స్థలాలు , పింఛన్లు మంజూరు చేయాలంటూ సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో సోమవారం మరికల్ తాహసీల్దార్ కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు మరికల్ ఇంద్ర గాంధీ చౌరస్తా నుంచి తాహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నారాయణ పేట జిల్లా కార్యదర్శి కొండన్న, బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ .వెంకటేష్ లు మాట్లాడుతూ అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నారాయణపేట ఆర్డీఓ రామచంద్రరావుకు అందజేశారు. పలు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆర్డీఓ పేర్కొన్నారు. అలాగే తాహసీల్దార్ విజయ రామకోటి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికుల సంఘం నాయకులు బాలకృష్ణ , లక్ష్మమ్మ, చంద్రశేఖర్, అంజమ్మ వెంకటమ్మ, ఉమా దేవి లావణ్య, రియాజ్ బేగం,వివిధ గ్రామాల కార్మికులు తదితరు పాల్గొన్నారు.





సీఎం సహాయం నిధి చెక్కుల అందజేత



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల పట్ట ణానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అందజేశారు. వినీత్‌కు రూ.1.20 లక్షలు, నర్సింహులుకు రూ.56వేలు, ఉదయ్‌కు రూ. 30వేలు, రజితకు రూ.27వేలు, నర్సింహులుకురూ.21వేలు, నానికి రూ. 16వేలు, పద్మమ్మకు రూ.11,500లు, పురుషోతంకు రూ.10వేలకు సంబంధించి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం సహాయ నిధి కింద నమోదు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బీ.ఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, కృష్ణ , గద్వాల పట్టణ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, ఆలయం కమిటీ డైరెక్టర్ కమ్మరిరాము, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, రిజ్వాన్, సీతారాములు,గంటరమేష్ , వెంకటేష్ , నాయ కులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

జోగులాంబ గద్వాల : మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ సేసంపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా, మండల కేంద్రాలలో విద్యార్థిని, విద్యార్థులకు వసతీగృహాలు భవన నిర్మాణల ఏర్పాటు కోసం ఎకరా భూమిని కేటాయించాలన్నారు. మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, అదే విధంగా మండల తాహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ స్వామి, అనంతరాములు, ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, పూడురు శ్యామ్, మురళి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ : ఆర్డీఓ రామచందర్



కోస్గి : మైనింగ్ తవ్వకాలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా సాగేందుకై నారాయణపేట ఆర్డీఓ రామచందర్ గుండుమాల్ మండల కేంద్రంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గుండుమల్ గ్రామ శివారులోని మోడల్ స్కూల్ సమీపంలోని సర్వేనెంబర్ 171లో విస్తీర్ణం12.146 హెక్టార్లలో శ్రీ వినాయక మినరల్స్ వారు మైనింగ్ తవ్వకాల చేపట్టనున్నారు. ప్రజలు,రైతులు, అధికారులచే వివరాలను సేకరించారు. మైనింగ్ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఎవరూ కూడా అధైర్య పడవద్దు అని ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. మైనింగ్ పనుల అనుమతుల కోసం ప్రతినిధులు, గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంగీత, తాహసీల్దార్ పాండు, కన్సల్టెన్సీ విష్ణు,ఎంపీపీ మధుకర్ రావు, సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విక్రం రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రాములు, మైనింగ్ ఆర్ ఐ రమేష్, సర్వేయర్ అశోక్, నిర్వాహకుడు జంగారెడ్డి, నాయకులు వెంకటేష్, రవీందర్ రెడ్డి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలం కేటాయించాలి

ఊట్కూర్ : స్మశాన వాటిక స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే స్మశాన వాటిక స్థలం కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ తిరుపతయ్యకు ఎల్బీనగర్ వాసులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారని ఎల్బీనగర్ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతు , ఎల్బీనగర్ వాసులు శంకర్, నరసింహారాజు, వెంకటేష్ , నారాయణ . నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

మాగనూర్: మండలంలోని నేరడగం గ్రామానికి చెందిన టీ.రాకేష్ గౌడ్ (24) ప్రమాదవశత్తు విద్యుదాఘాతంతో సోమవారం మృతి చెందినట్లు మాగనూరు ఏఎస్ఐ మన్నాన్ తెలిపారు.కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల ప్రకారం.. తుంకూర్ రాకేష్ గౌడ్ తండ్రి తుంకూర్ బసవరాజ్ గౌడ్ కు నలుగురు సంతానం. ముగ్గురు ఆడ సంతానం ఓ కుమారుడు ఉన్నారని తెలిపారు. సోమవారం ఉదయం దాదాపు 6:00 గంటల ప్రాంతంలో తమ సొంత పొలానికి వెళ్లి నారుమడికి నీళ్లు పెట్టేందుకు 6:30 గంటలకు మోటార్ దగ్గరికి వెళ్లారని తెలిపారు. అక్కడికి వెళ్లి మోటార్ స్టార్టర్ ఆన్ చేసి తిరిగి వెళ్లే క్రమంలో అక్కడున్న వైర్లు కాలికి తగిలి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారని తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విశ్రాంతి ఉపాధ్యాయుడు మృతి

గట్టు : మండలంలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన ఎం. నర్సిములు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. గతంలో మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయుడిగా, ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేశారు.

లక్ష్యం మేర మొక్కలు నాటాలి : గద్వాల, నారాయణపేట జిల్లా కలెక్టర్లు



జోగులాంబ గద్వాల /నారాయణపేట టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో లక్ష్యం మేరకు.. మొక్కలు నాటాలని కలెక్టర్లు వల్లూరు క్రాంతి, కోయ శ్రీ హర్షలు అధికారులను ఆదేశించారు. సోమవారం గద్వాల జిల్లా ఐ డీ ఓసీ సమావేశపు హాల్‌లో , నారాయణపేటలోని ప్రజావాణి హాల్ లో హరితహారం కార్యక్రమం పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారంలో మొక్కలు నాటేందుకు ప్లాన్ తయారు చేయాలనీ, హరిత హారం కింద మొక్కలు ఎక్కడ, ఎన్ని మొక్కలు, నాటుతారో స్థలాన్ని గుర్తించి ప్లాన్ ప్రకారం ముందుకెళ్లాలని సూచించారు. స్థలాలు గుర్తించి, ప్రొటెక్షన్ ప్లాంటేషన్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వర్షా కాలం ఉన్నందున అన్ని శాఖలు జిల్లా కు ఉన్న లక్ష్యం ప్రకారం త్వరిత గతిన ఈనెల చివరినాటికీ పూర్తి చేయా లన్నారు. హరితహారం కింద నాటిన ప్రతి మొక్కకు జియో టాకింగ్ చేయాల న్నారు. మున్సిపాలిటీలలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం జులై చివరినాటికి మొక్కలు నాటాలని ఆదేశించారు. పట్టణాలలో రోడ్లు, పార్కులు, కార్యాలయాలు, ఇల్లు తదితర ప్రాంతాలలో మొక్కలు విరివిగా నాటాలని ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మొక్కలు వెంటనే నాటుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నారాయణపేటలో ప్రజావాణి హాల్‌లో జిల్లా అధికారులతో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి హరితాహారంలో ప్రతి అధికారికి కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నాటిన మొక్కలు ప్రతిది రెండు ఫీట్ల ఎత్తు కు తగ్గకుండా మొక్కకు మొక్కకు ఫీట్ దూరం ఉండేటట్లు చూడాలన్నారు. సర్వేలకు అర్జీ పెట్టుకున్న వాటిని వెంటనే సర్వే చేసి అర్జీ దారులకు రిపోర్టును అందించాలన్ని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా కేంద్రం లోని శాతవాహన కాలని లో గల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిశీలించి పార్కు కై నివేదికను అందించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఆయా సమావేశాల్లో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, ఆర్ డీ ఓ రాములు, ఫారెస్ట్ అధికారి, నారాయణపేట జిల్లా అధికారులు వీణా వాణి, గిరిధర్, విజయ్ కుమార్, జ్యోతి, మురళి, యాదగిరి, మున్సిపల్ కమిషనర్ సునీత, జిల్లా అధికారులు పాల్గొన్నారు



గిరిజన బంధు ప్రకటించాలి : గిరిజన సంఘాలు



ధన్వాడ : రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంధు, గిరిజన బీమా, ప్రత్యేక ఎస్టీ కమిషన్ సన్, సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని వివిధ గిరిజన సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. సోమవారం సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు కె రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నారాయణపేట కలెక్టర్ కోయ హర్షని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ లక్ష్మి పథకం కింద పది లక్షలు కేటాయించాలని, గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని సేవాలాల్ సేన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో కలెక్టరేట్ల ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కే రమేష్ నయక్ , వినోద్ నాయక్ , కిషన్ నాయక్ , అనిల్ నాయక్ , ధన్వాడ మండల పలు గ్రామాల్లో తండా సర్పంచులు, ఉప సర్పంచ్లు, వివిధ గిరిజన సంఘాల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

కోస్గిలో హాత్ సే హాత్ జోడో యాత్ర

కోస్గి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకై చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను మున్సిపాలిటీ కేంద్రంలోని ఎనిమిదో వార్డులో సోమవారం చేపట్టామని టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్, మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు.చేయూత పథకంతో రూ.నాల్గువేల పింఛన్, అందిస్తున్నదని, రూ.500 రూపాయలకే సిలిండరు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ తదితర పథకాలు ప్రజలను ఎంతగానో ఆ కొట్టుకుంటున్నాయని అన్నారు. ఇంటింటికీ ప్రచారం చేశారు. అంతకుముందు తిమ్మన్న బావి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్,నాగులాపల్లి నరేందర్, వెంకట్రాములు, టెంటు నరసింహ, సలీం, ఫెరోజ్, విద్యాసాగర్, బాల్రాజ్, నాగులపల్లి శ్రీనివాస్, మైపాల్‌ఆ రెడ్డి, సిఫ్, ఇంతియాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

